అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 180 | 26-09-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00





# 'జై జై గణేషా.. బై బై గణేషా'

## గంగమ్మ ఒడిలో ఖైరతాబాద్ గణేషుడు

ఖైరతాబాద్ బడా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. 'జై జై గణేషా.. బై బై గణేషా' అంటూ లక్షలాది మంది భక్తులు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. తొమ్మిది రోజులు ఘనంగా భక్తులనుంచి పూజలందుకున్న బడా గణపయ్యను భక్తిశ్రద్ధలతో, కోలాహలంగా ఊరేగిస్తూ గంగమ్మ ఒడికి సాగనంపే నిమజ్జన వేడుకలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి. 'మళ్లీ త్వరగా రావయ్యా' అంటూ డప్పుల మోతలు, భక్తుల జైజై నినాదాల అంగరంగ వైభవంగా గంగఒడికి సాగనంపారు భక్తులు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన బడా గణేషుడి శోభాయాత్ర దాదాపు ఐదు గంటల పాటు కొనసాగింది. లక్షలాది మంది భక్తుల సందడితో నగర వీధుల్లో సాగిన ఈ మహా ఊరేగింపు టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్ చౌరస్తా మీదుగా సచివాలయం వద్దకు చేరుకుంది. అక్కడి నుంచి ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన నిమజ్జన పాయింట్‌కు బడా గణేష్‌ను తరలించారు. మధ్యాహ్నం 2.30 గంటలకు బాహుబలి క్రేన్ పాయింట్-4 వద్ద గణనాథుడిని క్రేన్ సహాయంతో గంగమ్మ ఒడికి చేర్చడంతో నిమజ్జన ఘట్టం పూర్తయింది. ఈసారి ఖైరతాబాద్ బడా గణేష్ శోభాయాత్ర భక్తుల భారీ సందడితో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డప్పుల మోతలు, భక్తుల జైజై నినాదాలు, రంగురంగుల అలంకరణల మధ్య సాగిన యాత్ర హైదరాబాద్ నగరంలో పండుగ వాతావరణాన్ని నింపింది.



బ్యాంకుల సమ్మె

## నేపథ్యంలో సర్కారు నిర్ణయం

ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగుల మూడు రోజుల సమ్మె నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు 2026 సెప్టెంబరు సంబంధించిన వేతనాలను ఐదు రోజులు ముందుగా, శుక్రవారమే(సెప్టెంబరు 25న) చెల్లించనుంది. ఉద్యోగులకు వేతనాలతోపాటు కేంద్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల పింఛన్లు కూడా శుక్రవారమే వారివారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని శాఖలు, విభాగాలను కేంద్రం ఇప్పటికే ఆదేశించింది.

2



కేదార్‌నాథ్‌లో 5 నెలల్లోనే

## 50 టన్నుల చెత్త.. మూడేళ్ల కంటే ఇదే అధికం!

ప్రముఖ శైవక్షేత్రమైన కేదార్‌నాథ్‌లో పర్యాటకుల రద్దీతో రోజురోజుకూ చెత్తాచెదారం ఎక్కువైపోతోంది. యాత్రికుల రద్దీ ప్రభావం కారణంగా.. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కేవలం ఐదు నెలల్లోనే సుమారు 50.30 మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. గత మూడేళ్లలో ఎన్నడూలేని విధంగా ఇంత భారీగా వ్యర్థాలు పేరుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నొయిడాకు చెందిన అమిత్ గుప్తా అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద కోరిన వివరాల మేరకు కేదార్‌నాథ్ నగర్ పంచాయతీ కార్యాలయం ఇచ్చిన సమాధానంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.

2

సాహితీ ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే

## అరికెపూడి గాంధీకి ఈడీ నోటీసులు



2

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఈడీ అధికారులు ఈరోజు (శుక్రవారం) నోటీసులు జారీ చేశారు. సాహితీ ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఈ సమన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన ఆయన విచారణకు రావాలని ఈ నోటీసులో తెలిపారు. రూ.2.1 కోట్ల లావాదేవీలపై ఆరా తీయనున్నారు. తెలంగాణ పోలీసులు నమో దు చేసిన ఆధారంగా ఈడీ అధికా రులు ఈ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫ్రీ లాంచ్ పేరుతో కొనుగోలుదారుల నుంచి నగదు వసూలు చేసినట్లు అరికెపూడి గాంధీపై ఆరోపణలు ఉన్నాయి.



2

## బాలాపూర్ లడ్డూ వేలం.. రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి సొంతం

ఎండీఆర్ సెస్ కాదు, పన్ను కాదు,

## ప్రజలపై భారం లేదు: కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్



2

మరికొద్ది రోజుల్లో కొన్ని రకాల యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ చార్జీలు అమల్లోకి రానున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా కీలక ప్రకటన చేశారు. ఎండీఆర్ చార్జీ సెస్స్ లేదా పన్ను కాదని అన్నారు. కాబట్టి ప్రజలపై ఎలాంటి భారం ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా ఏమీ లేదని చెప్పారు. చెల్లింపుల వ్యవస్థ నిర్మహణకు బలోపేతానికి ఎండీఆర్ చార్జీలు ఉపయోగిస్తారని వివరించారు.



## ఆసియా క్రీడలు: తమిళనాడు అథ్లెట్లకు సీఎం విజయ్ భారీ నజరానా

ఇంటర్నెట్ డెస్క్: ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన తమిళనాడు అథ్లెట్లకు ఆ రాష్ట్ర సీఎం సి. జోసెఫ్ విజయ్ నగదు ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నారు. తాజాగా 4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో భారత్‌కు రజత పతకం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ టీమ్‌లో భాగమైన తమిళనాడు అథ్లెట్లు విద్య రామరాజ్, విశాల్‌లకు చెరో రూ.50లక్షల నజరానా ప్రకటించారు. ఈ మేరకు తమిళనాడు సీఎంఓ ఎక్స్ వేదికగా అథ్లెట్లను ప్రశంసిస్తూ పోస్ట్ పెట్టింది. ఇటీవలే ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణం అందించిన మహిళా క్రికెట్ జట్టులో భాగమైన యువ ప్లేయర్ జి.కమలినికి సీఎం విజయ్ రూ.75 లక్షల నజరానా ప్రకటించిన సంగతి తెలిసిందే.'4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో రజత పతకం సాధించిన భారత అథ్లెట్లకు శుభాకాంక్షలు. నలుగురు సభ్యులున్న భారత మిక్స్‌డ్ రెలే జట్టులో ఇద్దరు తమిళనాడుకు చెందిన అథ్లెట్లు ఉండటం రాష్ట్ర క్రీడా రంగానికి గర్వకారణం. విద్య రామరాజ్, విశాల్‌ల ప్రతిభను గుర్తించి తమిళనాడు ప్రభుత్వం చెరో రూ.50లక్షల చొప్పున నజరానా ఇవ్వాలని నిర్ణయించింది. వీరిద్దరూ తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ (శాణాూ)కి చెందిన 'ఎలైట్ స్పోర్ట్స్‌పర్సన్ స్కీమ్' కింద ఆర్థిక సాయం పొందనున్నారు. విద్య, విశాల్ సాధించిన విజయం క్రీడల్లో రాణించాలనుకునే యువతకు స్ఫూర్తినిస్తుంది. భారత్‌తో పాటు తమిళనాడుకు గర్వకారణంగా నిలిచిన వీరిద్దరూ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా' అని సీఎం విజయ్ పేర్కొన్నారు.



24 గంటల్లో రాజీనామా

## చేయాలి.. లేదంటే దేశవ్యాప్త ఆందోళన.!

# పోషణ మాసంపై అవగాహన సదస్సు

## - మరికల్‌లో 9వ పోషణ మాసం కార్యక్రమం :



**నారాయణపేట, సెప్టెంబర్,26, అక్షర కలం:**

మరికల్, సెప్టెంబరు 25: మరికల్ మండల కేంద్రంలో 9వ పోషణ మాసం--2026 కార్యక్రమాన్ని శుక్రవారం, మరికల్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు, గర్భిణులు, బాలింతలు, ఇతర లబ్ధిదారులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, అంగన్వాడీ సేవలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్ భారతమ్మ మాట్లాడుతూ 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా ప్రీ-స్కూల్‌కు పంపించాలని సూచించారు. బాలామృతం, దాని పోషక విలువలను వివరించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. సీడీపీవో మమత మాట్లాడుతూ పోషణ మాసం ప్రాధాన్యం, పోషణ సందేశాలు, పోషక విలువలు కలిగిన ఆహారం ఆవశ్యకతను వివరించారు. డీడబ్ల్యూవో రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాలు సెప్టెంబరు 9 నుంచి అక్టోబరు 9 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'మన అంగన్వాడీ-- మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న కార్యకలాపాలను వివరించారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, మండల అధ్యక్షులు,వార్డు సభ్యులు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆటబొమ్మలు, అవసరమైన వస్తువులను విరాళంగా దాతలు అందించారు. దాతలకు అంగన్వాడీల ఆధ్వర్యంలో శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు . చివరిగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించి అనంతరం స్టాల్లో ఏర్పాటు చేసిన పదార్థాలను పరిశీలించి తిని రుచి చూశారు. ఈ కార్యక్రమం ఇంతటితో ముగించారు. లబ్ధిదారులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషణ, ఆరోగ్యం, ఇతర సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూబ చెన్నయ్య, ఉప సర్పంచ్ కాజా, గ్రామంలోని వార్డు సభ్యులు,డీడబ్ల్యూవో రాజేందర్ గౌడ్, మండల డీటీ హాజిర , జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సీడీపీవో మమత,, ఐసీడీఎస్, సూపర్‌వైజర్లు, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్, హెల్త్ సూపర్‌వైజర్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలి

-- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్





**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 25. అక్షర కలం:**

పాఠశాలల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ లైన్ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన అదనపు కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలలో అందుతున్న విద్యాబోధన, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతులను స్వయంగా పరిశీలించారు.

పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన ఇదే విధంగా నిరంతరం పరిశుభ్రతను కొనసాగించాలని సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి చదువుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి అదనపు కలెక్టర్ ఆదేశించారు.

# ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తాం - జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 : కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన ఆయా గ్రామాల నిర్వాసితుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి పరిష్కరిస్తామని తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. శుక్రవారం ములుగు మండలం కొండపోచమ్మ సాగర్ ఆర్అండ్ఆర్ కాలనీ మరియు గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి పరిధిలోగల మల్లన్న సాగర్ ఆర్అండ్ఆర్ కాలనీలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ లకు అర్అండ్ఆర్ కాలనీల సమస్యలు చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయని, నిర్వాసితులకు సంబంధించిన పరిహారం, పునరావాసం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు, ఇళ్ల స్థలాలు, ఇతర పెండింగ్ అంశాలపై అధికారులతో సమీక్ష



నిర్వహించి, వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధించిన బడ్జెట్ మంజూరు కాగానే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం అందించాల్సిన ప్రయోజనాలు అర్హత మేరకు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.కొండపోచమ్మ సాగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో చెరువు పక్కన నిర్మాణం చేపడుతున్నారని చెరువు యొక్క ఎఫ్టిఎల్ బౌండరీ లు ఫిక్స్ చెయ్యాలని, దీనికి ఆనుకొని ప్లాట్స్ చెయ్యకూడదని ములుగు తహసిల్దార్ ను ఆదేశించారు.అర్అండ్ఆర్ కాలనీ నిర్వాసితుల పునరావాసం కోసం భూ సేకరణ చేసి ఎవ్వరికి కేటాయించకుండా, ఎలాంటి నిర్మాణం చేపట్టని భూములను వెంటనే అధీనంలోకి తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇట్టి స్థలాలు ఆక్రమణకు, మరియు ఎలాంటి పంటలు వెయ్యకుండా ఎల్లప్పుడూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, ఆయా మండల తహశీల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా అర్ అండ్ ఆర్ కాలనీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ విద్యా విధానంపై పరిశీలన..

.... జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం



రాయికల్ సెప్టెంబర్ 25(అక్షర కలం): సింగపూర్‌లో అమలు చేస్తున్న విద్యా విధానాలపై అధ్యయనం చేసేందుకు ఈ నెల 21 నుంచి 25 వరకు పర్యటించిన తెలంగాణ విద్యాధికారులు, ఉపాధ్యాయుల బృందం శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. సింగపూర్‌లోని వివిధ పాఠశాలలు, వృత్తి విద్యా కళాశాలలను సందర్శించిన బృందం అక్కడి బోధన--అభ్యసన, మూల్యాంకన విధానాలను క్షుణ్ణంగా పరిశీలించింది. అనంతరం తమ పరిశీలనలు, అనుభవాలను ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించింది. తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన 40 మంది సభ్యుల బృందంలో జగిత్యాల జిల్లా కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్‌రాజ్ కూడా ఉన్నారు. శిక్షణలో భాగంగా తాను పరిశీలించిన అంశాలను సమర్థవంతంగా సమర్పించిన అభయ్‌రాజ్‌ను సింగపూర్ జాతీయ విద్యా శిక్షణ సంస్థ డైరెక్టర్, తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా సంచాలకులు అభిలాష అభినవ్, విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మదన్‌మోహన్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. విద్యా విధానాలపై అంతర్జాతీయ స్థాయిలో అధ్యయనం చేసి, తన పరిశీలనలను సమర్థవంతంగా నివేదించిన అభయ్‌రాజ్‌కు ప్రశంసాపత్రం లభించడం పట్ల జగిత్యాల జిల్లా విద్యా వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖలు ఇద్దరి అరెస్ట్.....

- సోషల్ మీడియా ప్రచారం కోసం లేఖలు.....
- వివరాలు వెల్లడించిన మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.....

**మెదక్, సెప్టెంబర్ 25(అక్షరకలం)**

మావోయిస్టుల పేరుతో తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎర్ర వస్త్రాలు, బెదిరింపు లేఖలు ఉంచిన ఘటనలో మెదక్ జిల్లా పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. నాగులపల్లి గ్రామానికి చెందిన బండ మధు (23), చింతకింది శ్రీధర్ (23)లను అరెస్టు చేసి, వారి నుంచి బైక్, రెండు మొబైల్ ఫోన్లు, నల్లరంగు రెయిన్‌కోట్, శాలువా, పెన్నులను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శుక్రవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం 21/22-09-2026 అర్ధరాత్రి సుమారు 01:30 గంటలకు మాస్క్ ధరించిన వ్యక్తి తూప్రాన్ పోలీస్‌స్టేషన్‌లోకి ప్రవేశించి లేఖతో కూడిన ఎర్ర వస్త్రాన్ని రిసెప్షన్ టేబుల్‌పై ఉంచి వెళ్లిపోయాడు. బయట బైక్‌పై మరో వ్యక్తి వేచి ఉన్నాడు. అదే సమయంలో మున్సిపల్ కార్యాలయం వద్ద కూడా ఇలాంటి లేఖను ఏర్పాటు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. 16-09-2026న సీఎం రేవంత్‌రెడ్డి మేడారం పర్యటన సందర్భంగా కూడా మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ




వెలుగుచూడటంతో ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఫుటేజ్, సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. నిందితుల కదలికలను గుర్తించి వారి ఆచూకీని తెలుసుకున్నారు. దర్యాప్తులో ప్రధాన నిందితుడు బండ మధు సోషల్ మీడియాలో ప్రచారం, ఫాలోవర్లు, వ్యూస్ పెంచుకోవాలనే ఉద్దేశంతో ఈ లేఖలు ఏర్పాటు చేసినట్లు తేలింది. మేడారం ఘటనకు ఆశించిన స్థాయిలో ప్రచారం రాకపోవడంతో తూప్రాన్‌లో మరోసారి ఇలాంటి చర్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. జెమినీ ఏఐ సహాయంతో లేఖను రూపొందించి, మార్పులు చేసి మూడు లేఖలను సిద్ధం చేసినట్లు ఎస్పీ తెలిపారు. వాటిపై 'అలెగ్జాండర్ అపత్ ' 'గణపతి అన్న' పేర్లతో పాటు కొడవలి, సుత్తి గుర్తులను ఉంచారు. 21/22-09-2026 అర్ధరాత్రి మధు, శ్రీధర్ బైక్‌పై తూప్రాన్‌కు వచ్చి ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద లేఖతో కూడిన ఎర్ర వస్త్రాన్ని కట్టారు. అనంతరం మధు మాస్క్, రెయిన్‌కోట్ ధరించి పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లి లేఖను టేబుల్‌పై ఉంచి మొబైల్ ఫోన్‌లో వీడియో చిత్రీకరించాడు. అనంతరం ఫొటోలు, వీడియోలను సన్నిహితులకు పంపినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితుల ఆచూకీపై అందిన సమాచారంతో 24-09-2026 సాయంత్రం సుమారు 07:00 గంటలకు నాగులపల్లి బ్రిడ్జి వద్ద ఇద్దరినీ అరెస్టు చేశారు. అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ పర్యవేక్షణలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ నేతృత్వంలో ఎస్ఐ గంగరాజు, ప్రత్యేక బృందం, ఐటీ కోర్ సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. కేసును తక్కువ సమయంలో ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నిర్ణీత గడువులోగా భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

గ్రామ పంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికం గా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల/భీమారం, సెప్టెంబర్ 25: (అక్షర కలం) భీమారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజలింగంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతిని, నిర్మాణ నాణ్యతను పరిశీలించి, పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం భీమారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, భవనం నాణ్యత, మౌలిక వసతుల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అనుకూలంగా, సురక్షితమైన వాతావరణం కల్పించే విధంగా అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ వసంత, ఇంజనీర్ శాఖ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి....

- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలి....
- దిశ సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు....

**మెదక్, సెప్టెంబర్ 25(అక్షరకలం)**

మెదక్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు వాటి ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీయా -- దిశ ) సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. సమావేశంలో ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, విద్యుత్, మహిళా మరియు శిశు సంక్షేమం, సామాజిక సంక్షేమం, పంచాయతీరాజ్, మున్సిపల్ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కింద జిల్లాకు మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ఎంపీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్యం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు తదితర సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎంపీ సూచించారు. రామ్ జీ బి వి పథకం ద్వారా చేపడుతున్న పనులు నాణ్యతా ప్రమాణాలతో ఉండేలా చూడాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా ప్రణాళికాబద్ధంగా ఉండాలని సూచించారు.విద్యా రంగంపై సమీక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. తాగునీటి పథకాల పురోగతిని సమీక్షించిన ఎంపీ, ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాలో సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు లక్ష్యాలను చేరుకుంటాయని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లాకు అందుతున్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై శాఖల వారీగా అధికారులు నివేదికలు సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించిన కారణాలను తెలుసుకుని, వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీ సూచించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో పథకాలు ప్రజలకు అందేలా చూడలన్నారు. ఎంపీ రఘునందన్ రావు సూచించిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, వచ్చే దిశ మీటింగ్ వరకు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎఫ్ఓ జోజి, జిల్లా స్థాయి అధికారులు, దిశా కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రియాంకే ఎక్కువ క్రౌడ్ పుల్లరా

కాంగ్రెస్ నాయకత్వంలో అంతర్గతంగా ఒక కీలకమైన వ్యూహాత్మక మార్పు జరుగుతోంది. రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను, ప్రచార సారథ్యాన్ని రాహుల్ గాంధీ కంటే ప్రియాంక గాంధీ వాద్రాకే అప్పగించాలని భావిస్తున్నారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత స్థానానికే పరిమితమవుతుండగా.. క్షేత్రస్థాయిలో అసెంబ్లీ ఎన్నికల బాధ్యతను ప్రియాంక భుజాలకెత్తేలా రోల్ డివిజన్ జరుగుతోందిరాష్ట్రాల ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ప్రచార శైలికి వస్తున్న ప్రజా స్పందన, ఆమె సక్సెస్ రేట్. గతంలో హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక ఎన్నికల్లో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో బిజీగా ఉన్నప్పుడు సైతం ప్రియాంక నేతృత్వంలో సాగిన దూకుడు ప్రచారం కాంగ్రెస్‌కు అద్భుత ఫలితాలనిచ్చింది. ముఖ్యంగా ఆమె ప్రసంగించే తీరు, ప్రజలతో మమేకమయ్యే విధానం, తన నాయనమ్మ ఇందిరా గాంధీని గుర్తుకు తెచ్చే హావభావాలు ఉత్తర, మధ్య భారత ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటాయి.

స్థానిక నేతల మధ్య ఉండే గ్రూపు తగాదాలను చక్కదిద్దడంలోనూ, మహిళా ఓటర్లను ప్రభావితం చేయడంలోనూ ప్రియాంక అనుసరించే శైలి రాహుల్ కంటే చాలా ఎక్కువ ప్రభావాన్ని చూపుతోంది.కాంగ్రెస్ నాయకత్వంలో అంతర్గతంగా ఒక కీలకమైన వ్యూహాత్మక మార్పు జరగబోతున్నట్లు తెలుస్తోంది. రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను, ప్రచార సారథ్యాన్ని రాహుల్ గాంధీ కంటే ప్రియాంక గాంధీ వాద్రాకే అప్పగించాలని భావిస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను స్థానిక అంశాలపైనే ఉంచడం కాంగ్రెస్‌కు సాధ్యమవుతోంది. ఎంపీగా గెలిచిన తర్వాత ప్రియాంక కేవలం తెరవెనుక సంస్థాగత సర్దుబాట్లు చూసే నాయకురాలిగా కాకుండా.. పూర్తిస్థాయి మాస్ లీడర్‌గా ఆమెను ముందంజలో ఉంచాలని కాంగ్రెస్ పెద్దలు డిసైడ్ అయ్యారు.కానీ "రాహుల్‌ను అసెంబ్లీ ఎన్నికల బాధ్యతల నుంచి తప్పించి, ప్రియాంకకు అప్పగిస్తున్నారు" అని చెప్పడానికి ప్రస్తుతం పరిస్థితులు సరిపోవు.మోదీ వర్సెస్ రాహుల్ గా మార్చి రాష్ట్ర స్థాయి ఎన్నికలను సైతం జాతీయీకరణ చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోంది. అయితే, ప్రియాంక రంగంలోకి దిగితే ఆ సమీకరణం మారుతుంది. ఆమె స్థానిక సమస్యలు, ధరల పెరుగుదల, మహిళా సంక్షేమం, నిరుద్యోగం వంటి అంశాల చుట్టూనే ప్రచారాన్ని నడిపిస్తూ బీజేపీపై ఎదురుదాడి చేస్తారు. దీనివల్ల రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను స్థానిక అంశాలపైనే ఉంచడం కాంగ్రెస్‌కు సాధ్యమవుతోంది. ఎంపీగా గెలిచిన తర్వాత ప్రియాంక కేవలం తెరవెనుక సంస్థాగత సర్దుబాట్లు చూసే నాయకురాలిగా కాకుండా.. పూర్తిస్థాయి మాస్ లీడర్‌గా ఆమెను ముందంజలో ఉంచాలని కాంగ్రెస్ పెద్దలు డిసైడ్ అయ్యారు.ఈ అంశంలో కొన్ని సవాళ్లు లేకపోలేదు. ప్రియాంక ఇమేజ్ ఎంత ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ.. స్థానిక బలమైన నాయకత్వం, గ్రౌండ్ లెవల్ బూత్ మేనేజ్‌మెంట్ లేకపోతే కేవలం వ్యక్తుల చరిష్మాతోనే ఎన్నికలను గెలవలేమని గత ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో నిరూపితమయింది. కాంగ్రెస్ ఇప్పటికే కొన్ని రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జిలను నియమిస్తూ, ఎన్నికల రాష్ట్రాలపై ప్రత్యేకంగా దృష్టి పెడుతోంది.అయితే ముఖ్యమైన విషయం ఏమిటంటే, 2027 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీనే ప్రచారాన్ని నడిపిస్తారని కొత్త రాష్ట్ర ఇన్‌చార్జి సచిన్ పైలట్ స్పష్టంగా చెప్పారు.ఉత్తరాఖండ్‌లో కూడా కాంగ్రెస్ ప్రణాళికలో ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముగ్గురూ ప్రచారంలో పాల్గొనడం కనిపిస్తోంది. అంటే ఇప్పటి వరకు "రాహుల్‌కు అసెంబ్లీ ఎన్నికల నుంచి పూర్తిగా విముక్తి" అనే



సూచనలు కనిపించడం లేదు.అవును. దీనికి ఒక ముఖ్యమైన ఉదాహరణ 2026 అసోం ఎన్నికల సమయంలో కనిపించింది. కాంగ్రెస్ ప్రియాంక గాంధీని అస్సాం చైర్‌పర్సన్‌గా నియమించింది. ఈ కమిటీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన ప్రక్రియలో కీలక పాత్ర పోషించింది.అంటే ప్రియాంక పాత్ర కేవలం సభల్లో ప్రచారం చేయడం వరకు కాకుండా టికెట్ల ఎంపిక, రాష్ట్ర స్థాయి ఎన్నికల వ్యూహం, సంస్థాగత సమన్వయం వంటి అంశాల వైపు కూడా విస్తరిస్తున్న సంకేతాలు ఉన్నాయి.అయితే ఇదే సమయంలో ఒక ఆసక్తికరమైన వ్యత్యాసం ఉంది. 2027 ఉత్తరప్రదేశ్ ఎన్నికల కోసం కాంగ్రెస్ చేపడుతున్న పునర్వ్యవస్థీకరణను పరిశీలించిన పార్టీ రాహుల్ గాంధీ బృందానికే జఖ ప్రచార బాధ్యతను ఎక్కువగా అప్పగించే దిశలో ఉందని పార్టీ వర్గాలను ఉటంకించింది.ఆగస్టులో జరిగిన యూపీ కాంగ్రెస్ సమావేశానికి రాహుల్, ఖర్గే హాజరైనా, ప్రియాంక హాజరు కాలేదని కూడా ఆ కథనం పేర్కొంది. కాబట్టి ప్రస్తుతం కనిపిస్తున్నది , కాంగ్రెస్ సంక్షోభంలో ఉన్న ప్రతిసారీ ఒక సంజీవనిలా కనిపించే ప్రియాంక ఫ్యాక్టర్‌ను.. ఈసారి పూర్తిస్థాయిలో ప్రయోగించి అసెంబ్లీ పోరుల్లో బీజేపీని నిలువరించాలని అధిష్ఠానం గట్టి పట్టుదలతో ఉంది. రాహుల్–ప్రియాంకల ఈ సరికొత్త పవర్ షేరింగ్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాల స్థాయిలో ఎంతవరకు పునరుజ్జీవాన్ని తెస్తుందో రాబోయే ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

## ఉత్తమ విద్యార్థులకు శ్రీరామ్ గ్రూప్ చేయూత..!ప్రభుత్వ విద్యకు నగదు ప్రోత్సాహం

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

పేదరికాన్ని జయించి విద్యలో ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్తు హై స్కూల్ మల్కాపూర్, కొండాపూర్ మండలం కు చెందిన విద్యార్థిని ఎ. వర్షిత కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 10 వ తరగతి పరీక్షల్లో 594 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఆమెతో పాటు మరో విద్యార్థిని కె. మౌనిక కూడా 592 మార్కులు సాధించగా.. రూ.3 లక్షల ప్రోత్సాహకాన్ని శ్రీరామ్




లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించింది.హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తరఫున ఈ నగదు ప్రోత్సాహకాలను గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గారు అందజేశారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి కష్టపడి చదివి విజయం సాధించిన విద్యార్థులను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో మరింత కృషి చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ క్యాషి, శ్రీరామ్ ఫైనాన్స్ ఎం డి ప్రవీణ్ ,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇండియా మార్కెటింగ్ మేనేజర్ వరుణ్ కిషోర్, శ్రీరామ్ లైఫ్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, హైదరాబాద్ జోనల్ మేనేజర్ నరేందర్ , సంగారెడ్డి డివిజన్ ఏజీఎం విజయ్ , బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ , స్థానిక మల్కాపూర్ పాఠశాల హెడ్మాస్టర్ యాదగిరి , ఉపసర్పంచ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో అనంత చతుర్దశి సందర్భంగా వివిధ రకాల పలముల పుష్ప విశేష వర్ణంతో దర్శనమిస్తున్న సిద్ధి గణపతి

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నవరాత్రుల సందర్భంగా నేడు 12వ రోజు వివిధ రకాల పలముల పుష్ప అలంకరణ విశేష వర్ణంతో ప్రత్యేక దర్శనమిస్తున్న సిద్ధి గణపతి ఉదయం పంచామృత అభిషేకం హోమము పూర్ణవతి జాతర కార్యక్రమశీలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని సిద్ధి గణనాథుని దర్శించుకున్నారు అనంతరం అన్నదానంలో భారీ సంఖ్యలో భక్తులు



పాల్గొన్నారు ఆలయ ప్రాంగణంలో వివిధ సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలు కూచిపూడి నాట్యం కళాకారులతో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించిన ఆలయ ఈవో లావణ్య.ఈ కార్యక్రమంలో ఈఓ లావణ్య జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్,ఆలయ సిబ్బంది, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు,భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మల్యాలలో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.

అక్షరకలం/మల్యాల :

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.?ఈ



సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీకి బలమైన, పటిష్టమైన పునాదులు వేసిన మహానీయులలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రముఖుడని కొనియాడారు. సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే లక్ష్యంతో ఆయన అందించిన మార్గదర్శకత్వం ప్రతి కార్యకర్తకూ స్ఫూర్తిదాయకమని అన్నారు.?ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు గాజుల మల్లేశం, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,మాజీ ఎంపీటీసీ రాచల్ల రమేష్,నాయకులు నులుగొండ సురేష్,జనగాం రాములు,గౌతం రాజు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన గాజుల పద్మావతికి ఘన సన్మానం

మందమర్రి, సెప్టెంబర్ 25 అక్షర కలం:

పట్టణానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు గాజుల శంకర్ కుమార్తె గాజుల పద్మావతి నీట్ లో ఉత్తమ ర్యాంకు సాధించి, ఎంబీబీఎస్ సీటు పొందిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఆర్ఎంపీ భవన్ లో మందమర్రి పట్టణ, గ్రామీణ ఆర్ఎంపీ అండ్ పిఎంపీ అనుభవ వైద్యుల సంఘం




ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో పద్మావతిని శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందన పత్రాన్ని అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ వైద్యులు, ఆర్ఎంపీ లు, పిఎంపీ ల కుటుంబాల నుంచి సైతం ఎంతోమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తులో వైద్య వృత్తిలోకి రావాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన గాజుల పద్మావతి విజయం, ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, ఆమె భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు గోనే గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి, గౌరవ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, గోనే శ్రీనివాస్, గోనే సత్యం, వేముల నరసయ్య, అయిల్లా లక్ష్మణ్, తిప్పని శ్రీనివాస్, నర్సింగ్ రోజు తిరుపతి, రాయమల్లు, మల్లేష్, సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఘనంగా గణనాధుని శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు

### నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25:

గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన గత పదకొండు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి అంగరంగ వైభవంగా బయలుదేరి వెళ్లారు. పట్టణంలో ప్రతిష్ఠించిన గణనాధులను అత్యంత వైభవంగా శోభాయాత్ర నిర్వహించి, అనంతరం గణేశుని సమీప గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. వినాయక మండలిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధులను బాజాభజంత్రీలు, కోలాటాలతో నృత్యాలు చేస్తూ, శోభాయమానంగా శోభయాత్ర నిర్వహించి, నిమజ్జనానికి తరలించారు. అంతకుముందు గత పదకొండు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథునికి ఆయా ఆయా గణేష్ మండలీల ఆధ్వర్యంలో నిమజ్జనాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, హటరీమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండప కమిటీల ఆధ్వర్యంలో మండపాల వద్ద నవరాత్రులు పూజలందుకున్న గణనాధుని చేతిలోని లడ్డు, కలశం, వివిధ రకాల పూజా వస్తువులు వేలంపాట నిర్వహించగా, వాటిని సొంతం చేసుకునేందుకు భక్తులు తీవ్రంగా పోటీపడ్డారు. ఆయా మండపాల ఆవరణలో పోటా పోటీ వేలం పాటలతో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాలను భక్తులు దక్కించుకున్నారు. అనంతరం ఆయా మండపాలలో ప్రతిష్ఠించిన గణనాధులను ప్రత్యేకంగా అలంకరించిన



వాహనాలతో నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో గణనాధులను శోభాయాత్ర నిర్వహించగా, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ, కోలాటాలతో సంప్రదాయ బద్దంగా నిమజ్జనానికి తరలించారు. గణనాదుని శోభాయాత్ర సందర్భంగా చిన్నారులు, యువకులు, మహిళలు ఆనందంగా నృత్యాలు చేస్తూ, రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారుల, యువకుల, మహిళల నృత్యాలు, కోలాటాలతో వాడవాడలా సందడి నెలకొంది.

గణపతి నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నిమజ్జన శోభాయాత్ర ఉత్సవాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జెండా ఊపి, గణపతి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తొమ్మిది రోజుల పాటు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొని, నేడు నిమజ్జన కార్యక్రమాన్ని సైతం భక్తి భావంతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జన వేడుకల్లో ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ, నియమ నిష్ఠలతో, పరస్పర సహకారంతో ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ఈసారి గోదావరిఖని సమీపంలోని గోదావరిలో కాకుండా గూడెం గోదావరిలో గణపతి విగ్రహాల నిమజ్జనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గూడెం వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారన్నారు.వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పూదరి తిరుపతి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గుండ సుధాకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, పలు రాజకీయ, ప్రజా, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వృత్తి విద్యా శిక్షణ కోర్సుల దరఖాస్తుకు గడువు పెంపు

మందమర్రి, సెప్టెంబర్ 25 అక్షర కలం:

సింగరేణి ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు, యువత స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా పలు వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ ఉచిత వృత్తి విద్యా శిక్షణ కోర్సులకు దరఖాస్తు చేసుకునే గడువును అక్టోబర్ 1 వరకు పొడిగిస్తున్నామని ఏరియా డిజిఎం (పర్సనల్) సిహెచ్ అశోక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్సులకు 3 నెలల శిక్షణ, కంప్యూటర్ డిటిపి కోర్సు కు 2 నెలల శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. గనుల ద్వారా భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల భార్య, పిల్లలు, ఏరియా సింగరేణి కార్మికులు, మాజీ కార్మికుల భార్య, పిల్లలు, కేకే ఓసిపి, ఆర్కేపి ఓసిపి ప్రాజెక్టుల పరిసర ప్రాంతాల ప్రజలు, బెల్లంపల్లి, కాసిపేట, సోమగూడెం, మందమర్రి, రామకృష్ణాపూర్ చుట్టుపక్కల గ్రామాల మహిళలు ఈ వృత్తి శిక్షణ తరగతులకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఏరియా జిఎం కార్యాలయం నందు గల జిఎం పిఏ కార్యాలయంలో అక్టోబర్ 1 లోపు అందజేయాలని సూచించారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తుల తోపాటు ఎస్ఎస్సి మెమో, ఆధార్ కార్డ్, పాస్ ఫోటో, సింగరేణి ఉద్యోగి లేదా మాజీ కార్మికులైతే ఐడెంటిటీ కార్డుల నకలు పత్రాలు జతచేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7032878575 లో సంప్రదించాలని తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25:

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కీలక హామీలు ఇవ్వడం హర్షనీయమని టిజిజేఏసి జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన సమావేశంలో టిజిజేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్ర టీజీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, జేఏసీ ప్రతినిధులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో సమావేశమై ఉద్యోగ సమస్యలకు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో దసరా పండుగకు రెండు డీఏ లు, సంక్రాంతికి మరో డిఏ విడుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా నెలాఖరులోగా పిఆర్సి నివేదికను తెప్పించి, మెరుగైన ఫిట్మెంట్ తో పిఆర్సి అమలు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చిందని తెలిపారు. ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన సిపిఎస్ రద్దు పై కమిటీ ఏర్పాటు చేస్తామన్నారని, ఉద్యోగుల ఇతర సమస్యల పరిష్కారానికి సైతం ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వివరించారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి సానుకూల నిర్ణయాలకు కృషి చేసిన రాష్ట్ర జేఏసీ నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర టీజీజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు, టిఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ లకు జిల్లా టిజిజేఏసీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట





# హైదరాబాద్ రంజీ జట్టు కెప్టెన్‌గా సిరాజ్

రంజీ ట్రోఫీ కొత్త సీజన్‌కు హైదరాబాద్ జట్టు కొత్త ఉత్సాహంతో సిద్ధమవుతోంది. భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు జట్టు పగ్గాలు అప్పగించింది హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ). 2026–27 సీజన్‌లో హైదరాబాద్‌కు సిరాజ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చామా మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో త్రిపురతో హైదరాబాద్ తలపడనుంది. హైదరాబాద్ ఎలైట్ గ్రూప్–బిలో ఉంది. సౌరాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అసోం, త్రిపుర ఈ గ్రూపులో ఉన్నాయి. ఇటీవల శ్రీలంక పర్యటనలో సిరాజ్ ఆశించిన స్థాయిలో వేగం చూపలేకపోయాడు. సాధారణంగా గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు వేసే అతడు.. అక్కడ 120 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడు. రెండు మ్యాచ్‌ల్లో 44 ఓవర్లు వేసి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. రెండు నెలల విరామం తర్వాత నేరుగా మ్యాచ్ ఆడటంతో తన బౌలింగ్ లయ దెబ్బతిన్నట్లు సిరాజ్ తెలిపాడు. రన్‌అప్‌లో అడుగులు సరిగ్గా పడకపోవడంతో వేగం తగ్గిందని చెప్పాడు. దులీప్ ట్రోఫీ ఫైనల్లో మాత్రం సిరాజ్ తిరిగి లయ అందుకున్నాడు. శ్రీలంక నుంచి వచ్చిన కొన్నిరోజులకే చెన్నై మ్యాచ్ ఆడినా.. దేశం తరఫున ఆడేటప్పుడు సాకులు చెప్పకూడదని స్పష్టం చేశాడు. జట్టు కోసం పూర్తి స్థాయిలో కష్టపడటమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఇప్పుడు హైదరాబాద్ కెప్టెన్‌గా సిరాజ్ ముందు మరో సవాలు ఉంది. నాయకత్వంతో పాటు బంతితోనూ సత్తా చాటేందుకు అతడికి రంజీ సీజన్ మంచి అవకాశం కానుంది.

# ట్రావిస్ హెడ్‌కు అలన్ బోర్డర్ మెడల్

ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్‌కు ప్రతిష్టాత్మక అవార్డ్ వరించింది. ఆస్ట్రేలియా అత్యున్నత పురస్కారమైన అలన్ బోర్డర్ మెడల్‌ను వరుసగా రెండో ఏడాది కూడా ట్రావిస్ హెడ్ కైవసం చేసుకున్నాడు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డుల కార్యక్రమంలో దిగ్గజ కెప్టెన్ అలన్ బోర్డర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఈ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు అందుకున్నాడు. దాంతో వరుసగా రెండో ఏడాది అలెన్ బోర్డర్ మెడల్ అందుకున్న ఐదో ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాళ్లు అయిన రికీ పాంటింగ్, మైఖేల్ క్లార్క్, డేవిడ్ వార్నర్, షేన్ వాట్సన్ సరసన చేరాడు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు కోసం జరిగిన ఓటింగ్‌లో ట్రావిస్ హెడ్ కేవలం ఒక్క ఓటు తేడాతో గెలుపొందడం గమనార్హం. తన సహచర ఆటగాడు, ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ 152 ఓట్లతో రెండో స్థానంలో నిలిచి తృటిలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును కోల్పోయాడు. ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ 150 ఓట్లతో మూడో స్థానంలో నిలిచాడు. 2025 జనవరి 29 నుంచి 2026 జనవరి 8 వరకు ఉన్న ఓటింగ్ వ్యవధిలో ట్రావిస్ హెడ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. గతేడాది ఆస్ట్రేలియా తరఫున మూడు ఫార్మాట్లలో 30 మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. 1,437 పరుగులు సాధించి ఆసీస్ తరఫున టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా యాషెస్ సిరీస్‌లో మూడు సెంచరీలతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇదే కార్యక్రమంలో షేన్ వాట్సన్ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ స్టార్క్, వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ మార్ష్, టీ20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా టిమ్ డేవిడ్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ట్రావిస్ హెడ్.. అలన్ బోర్డర్ సమక్షంలో వరుసగా రెండోసారి ఈ మెడల్ అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పాడు. ఇది తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. అప్‌కమింగ్ బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్‌లపైనే తన పూర్తి దృష్టి ఉందని స్పష్టం చేశాడు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా
CINEMA



# రామ్ పోతినేని మూవీ రెండో షెడ్యూల్ పూర్తి

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రతిష్మాత్మకంగా తెరకెక్కిస్తున్న చఖీంఖూ23 చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. తాజాగా ఈ సినిమా రెండో షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. రామ్ పోతినేని తొలిసారి దర్శకత్వ బాధ్యతలు చేపడుతున్న ఈ సినిమాతో తన ప్రత్యేకమైన విజన్‌ను తెరపై ఆవిష్కరించనున్నారు. రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ పోతినేనికి జోడీగా సంయుక్త కథానాయికగా నటిస్తున్నారు. తాజా షెడ్యూల్‌లో భాగంగా భారీ స్థాయిలో హై–ఇంటెన్సిటీ నైట్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు. ఏకంగా ఒక కిలోమీటర్ మేర విస్తరించిన భారీ స్ట్రెచ్‌లో ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించారు. ఆ మొత్తం ప్రాంతాన్ని లైట్స్‌తో నింపి, సినిమా ప్రత్యేకమైన నియో–నోయిర్ వరల్డ్‌కు సరిగ్గా సరిపోయేలా అద్భుతమైన విజువల్ క్యాన్వాస్‌ను క్రియేట్ చేశారు. ఈ భారీ సెటప్‌కు సంబంధించిన ఫ్లైట్ వ్యూ చూస్తేనే సీక్వెన్స్‌ను ఎంత గ్రాండ్‌గా మౌంట్ చేశారో అర్థమవుతోంది. యాక్షన్ కొరియోగ్రాఫర్ కెవిన్ మాస్టర్ ఈ ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను డిజైన్ చేయగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ తిరునావుక్కరసు (తిరు) ఈ విజువల్స్‌ను చిత్రీకరించారు. రామ్ పోతినేని ఊహించిన ప్రత్యేకమైన విజన్‌కు అనుగుణంగా సినిమాకు డిఫరెంట్ విజువల్ టెక్స్చర్‌ను అందిస్తున్నారు. ఈ చిత్రానికి స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సామ్ సీఎస్ సంగీతం అందిస్తుండగా, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. రెండో షెడ్యూల్ పూర్తవడంతో పాటు, ఇప్పటివరకు చూడని విజువల్ స్పెక్టాకిల్‌ను ప్రేక్షకులకు అందిస్తామని మేకర్స్ హామీతో చఖీంఖూ23పై క్యూరియాసిటీ మరింత పెరుగుతోంది. భారీ విజువల్ స్కేల్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాతో రామ్ పోతినేని ఒక ప్రత్యేకమైన నియో–నోయిర్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. నటీనటులు రామ్ పోతినేని, సంయుక్త



# నెగెటివ్ టాక్‌ను దాటేసిన 'ది ప్యారడైజ్'.. నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్!

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'దసరా' తర్వాత వీరిద్దరి కలయికలో వచ్చిన ఈ సినిమా సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో నాని పూర్తిగా కొత్త తరహా పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమాకు తొలి రోజు మిశ్రమ స్పందనలు వచ్చినప్పటికీ.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం ఓపెనింగ్ వసూళ్లు గట్టిగానే నమోదైనట్లు ట్రేడ్ వర్గాల గణాంకాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 23న నిర్వహించిన ప్రత్యేక ప్రీమియర్ షోలతో పాటు సెప్టెంబర్ 24న జరిగిన రెగ్యులర్ షోల కలెక్షన్లను కలిపి చూస్తే 'ది ప్యారడైజ్' నాని కెరీర్‌లోనే అత్యధిక తొలి రోజు వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచినట్లు సమాచారం. ముఖ్యంగా ఏ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన, భారీ స్థాయిలో జరిగిన అడ్వాన్స్ బుకింగ్స్ సినిమాకు మంచి ప్రారంభాన్ని అందించాయి. ట్రేడ్ వర్గాల నివేదికల ప్రకారం.. తొలి రోజు భారతీయ బాక్సాఫీస్ వద్ద 'ది ప్యారడైజ్' సుమారు రూ. 34.51 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్లు తెలుస్తోంది.

# ఖైరతాబాద్ గణపతికి పూజలు చేసిన వేదవ్యాస్ సినిమా టీమ్

మాజీ శాసనసభ్యుడు కె.పి.ఆర్.ఐ.టి విధ్యాసంస్థల అధినేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్మాతగా సాయిప్రగతి ఆర్ట్స్ పతాకంపై బహుముఖ ప్రజ్ఞాశాలి యస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో కె. అచ్చిరెడ్డి సమర్పకులుగా 'వేదవ్యాస్' సినిమాను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే . వినాయక చవితి పండగ అనగానే ఖైరతాబాద్ మహా గణపతి విగ్రహం గుర్తుకువస్తుంది ఎవరికైనా. ఆ గణపతిని దర్శించుకోవటానికి భక్తులు పోటీపడతారు. అందుకే ఆ మహా గణపతిని దర్శించుకుని పూజలు చేసి ఆ గణపతి ఆశీస్సులు అందుకున్నారు 'వేదవ్యాస్' సినిమా యూనిట్ నిర్మాత కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, దర్శకుడు యస్వీ కృష్ణారెడ్డి, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, హీరో పిడుగు విశ్వనాథ్‌లు. దర్శనానంతరం నిర్మాత ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ? ' మా వేదవ్యాస్ సినిమా టీమందరం మహా గణపతిని దర్శించుకుని పూజించటం ఎంతో ఆనందంగా ఉంది. దర్శకుడు కృష్ణారెడ్డి గారు సినిమాని ఎంతో గొప్పగా తెరకెక్కించారు. అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తాం అంటూ ఖైరతాబాద్ వినాయకుని మండప నిర్వాహకులకు చెక్కును అందించారాయన".

దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ?" వేదవ్యాస్ సినిమా టీమ్‌తో వచ్చి గణేష్‌ను దర్శించుకున్నాం. ప్రజలందరికి ఆయన ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకుంటున్నా" అన్నారు. చిత్ర సమర్పకులు అచ్చిరెడ్డి మాట్లాడుతూ?" మా సినిమా అద్భుతంగా రూపుదిద్దుకుంది. కృష్ణారెడ్డి గారు ఇప్పుడున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సినిమాని తెరకెక్కించారు. ప్రతి ప్రేక్షకునికి ఈ సినిమా నచ్చుతుంది. ఆ గణేశ్‌ని ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకుంటున్నా" అన్నారు. హీరో పిడుగు విశ్వనాథ్ మాట్లాడుతూ?" ఈ జనరేషన్ జెన్ జీకి కూడా నచ్చే అంశాలతో తెరకెక్కించిన చిత్రం 'వేదవ్యాస్'. ఏఐ జనరేషన్లో కూడా వేదాలు , మన సంస్కృతి గురించిన బ్యాక్‌గ్రౌండ్‌లో కథ ఉంటుంది. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సుల వల్లే నాకు ఇంతమంచి సినిమా ఇంత పెద్ద దర్శకునితో చేసే అవకాశం మొదటి సినిమాతోనే వచ్చింది.






# గొట్టిపర్తి అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించాలి

**30 పడకల ఆసుపత్రి, కొత్త అంగన్‌వాడీ, శ్మశానవాటిక కోసం అధికారులకు వినతి**

**తుంగతుర్తి సెప్టెంబర్ 25( అక్షర కలం):**



తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి జాయింట్ కలెక్టర్ బి. హరి సింగ్, తహసీల్దార్ దయానందం విచ్చేసిన సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను గ్రామ ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలోని అవసరాలను వివరించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి చేశారు.గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, చిన్నారుల సౌకర్యార్థం కొత్త అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించాలని కోరారు.అలాగే ప్రస్తుతం గ్రామానికి దూరంగా ఉన్న హిందూ శ్మశానవాటిక కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామానికి అనుకూలమైన ప్రాంతంలో కొత్త హిందూ శ్మశానవాటికను నిర్మించాలని అధికారులను కోరారు.అనంతరం జాయింట్ కలెక్టర్ బి. హరి సింగ్, తహసీల్దార్ దయానందం సంబంధిత స్థలాలను పరిశీలించారు. గ్రామ ప్రజల సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, బాపన్భాయ్ తండా సర్పంచ్ బికోజి, ఉపసర్పంచ్ అన్నెబోయిన శ్రీకాంత్, కోతి యాకయ్య తోపాటు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు కరీంనగర్‌లో గొర్రెల పెంపకందారుల సర్వసభ్య సమావేశం




**వీణవంక, సెప్టెంబర్ 25 ( అక్షర కలం ):**

కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. యూనియన్ ఛైర్మన్ బాసవేని మల్లేశం యాదవ్, వైస్ ఛైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమల నేతృత్వంలో ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ?కరీంనగర్‌లోని పద్మానగర్‌లో ఉన్న సంఘ భవన ఆవరణలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా గొర్రెల పెంపకందారుల సహకార డైరెక్టర్ చౌటపల్లి రంజిత్, రవీందర్ మాట్లాడుతూ... వీణవంక మండలంతో పాటు జిల్లాలోని గొర్రెల పెంపకందారులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# మల్యాలలో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.



**అక్షరకలం/మల్యాల :**

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీకి బలమైన, పటిష్టమైన పునాదులు వేసిన మహనీయులలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రముఖుడని కొనియాడారు. సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే లక్ష్యంతో ఆయన అందించిన మార్గదర్శకత్వం ప్రతి కార్యకర్తకూ స్ఫూర్తిదాయకమని అన్నారు.?ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు గాజుల మల్లేశం, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,మాజీ ఎంపీటీసీ రాచల్ల రమేష్,నాయకులు నులుగొండ సురేష్,జనగాం రాములు,గౌతం రాజు,రాజు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు, బొలెరో వాహనం ఢీ..

**ఒకే కుటుంబానికి చెందిన 15 మందికి గాయాలు**

ములుగు జిల్లా తాడ్వాయి పరిసర ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు, బొలెరో వాహనం ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో బొలెరోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన 15 మంది బంజారా గిరిజనులు గాయపడ్డారు.పోలీసుల కథనం ప్రకారం.. మల్లంపల్లి మండలం సోమ్లు తండాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన 15 మంది సభ్యులు గురువారం సాయంత్రం భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వెళ్లారు. దర్శనం ముగించుకుని ఈరోజు ఉదయం భద్రాచలం నుండి బొలెరో వాహనంలో తిరిగి తమ ఊరికి బయలుదేరారు.తాడ్వాయి మండలంలోని కొండపర్తి స్టేజి సమీపంలోకి రాగానే, వరంగల్ నుండి వస్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు, వీరు ప్రయాణిస్తున్న బొలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న 15 మందికి గాయాలయ్యాయి.

# అంబేద్కర్ బాట.. అబ్దుల్ కలాం మాట !

## చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చెప్పినట్లు విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చని, విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.విద్యార్థులు ఐఏఎస్, ఇంజనీర్, డాక్టర్, లాయర్ తదితర రంగాల్లో రాణించి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఆయన దేవరకొండ డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి మండలం, డింజలాల్ తండా బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో వంట గది, స్టోర్ రూమ్, పరిసరాలను ఆయన తనిఖీ చేశారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం, కూరగాయలు, వంటనూనె, పండ్లు, గుడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.





తర్వాత పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు వాష్‌రూమ్‌లు, కాంపౌండ్ వాల్, బోరు అవసరముందని తెలిపారు.సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కలెక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అక్టోబర్ 2న గ్రామసభలో తీర్మానం చేసి వీ బిజీ రాంజీ నిధుల కింద పనులకు శంకుస్థాపన చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బోరు కూడా వేయిస్తామని చెప్పారు.విద్యార్థులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సూచించినట్లు తరగతి గదిలోనే తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ప్రభుత్వం సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నందున విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. కమిషన్ సభ్యులు రేణిగుంట ప్రవీణ్, లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఆర్ సి ఓ శ్రీనివాసరావు, ఏ సి ఎం ఓ వెంకటేష్ నాయక్ ,ఏ టి డి వెంకటేశ్వర్, ఎంపీడీవో స్వర్ణలత, తహసిల్దార్ నరేందర్, ఎంపీ ఓ సుధీర్ కుమార్, సర్పంచ్ గోజి రతన్లాల్ , ఉపసర్పంచ్ శ్రీకాంత్, ప్రిన్సిపల్ శారద ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్తు

**--ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య**

**--దేవరకొండ గిరిజన పాఠశాలను సందర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**




విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం కమ్మేపల్లి గిరిజన బాలుర పాఠశాల, కళాశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్, తాగునీరు, విద్యుత్, డార్మిటరీ హాల్ వంటి సమస్యలు ఉన్నాయని విద్యార్థులు తెలుపగా దీనిపై స్పందించిన చైర్మన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తామన్నారు. విద్యార్థుల్లో మట్టిలో మాణిక్యాలు ఉంటారని,రేపటి బంగారు భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందని,భవిష్యత్తులో లాయర్లు, ఎస్పీలు, డీఎస్పీలు వంటి ఉన్నత పదవులు చేపట్టే లా విద్యార్థులు ఉండాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి బాగా చదివి వారి పేరును నిలబెట్టాలని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ వెనుకబడిన గిరిజన జాతి ప్రాంతం విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి సూచిస్తామని, విద్యార్థులు బాగా కష్టపడి చదువుకోవాలని జీవితంలో మంచిగా ఎదగాలని, చదువులో రాణించాలని కోరారు. కమిషన్ సభ్యులు రేణికుంట ప్రవీణ్, లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఆర్సిఓ నరసింహారావు, ఏటిడివో వెంకటేశ్వర్ల, ఏసీఎంఓ. వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీవో పార్వతి, ప్రిన్సిపాల్ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నకిరేకల్ అభివృద్ధే లక్ష్యం

**--నియోజకవర్గ స్థాయి సమీక్షలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నకిరేకల్ నియోజకవర్గాన్ని సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లోని వినాయక బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన ప్రభుత్వంలో వెయ్యి రోజులలో 6 గ్యారంటీలు, సన్న బియ్యం, స్మార్ట్ రేషన్ కార్డులు, విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేసి, కొత్త పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ?ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్ష జరిపిన ఎమ్మెల్యే, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ముఖ్యంగా రామన్నపేట – అమ్మనబోలు రోడ్డుకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఇరిగేషన్ పరిధిలో ఐటిపాముల, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలతో పాటు ఆసిఫ్ నగర్ కెనాల్ మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా పంటలకు వారబందీ విధానంలో నీరందించాలని, మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్ల కోసం డిడీలు చెల్లించిన వారికి తక్షణమే కనెక్షన్లు ఇవ్వాలని, సబ్‌స్టేషన్ల భూసేకరణను వేగవంతం చేయాలని ట్రాన్స్‌కో అధికారులను కోరారు. ?మరొక ముఖ్యమైన అంశంగా, నకిరేకల్‌లో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఆలోచన ఉందన్న ఎమ్మెల్యే, అందుకుగానూ సర్వే నంబర్ 696లోని 90 ఎకరాల భూమిని అప్పగించాలని, బొల్లారంలోని 300 ఎకరాల ప్రభుత్వ భూమిని సంరక్షించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే, నూతనంగా ప్రారంభించిన 100 పడకల ఆస్పత్రికి అవసరమైన సౌకర్యాల అంచనాలు సమర్పించాలని, చెరువుగట్టు, ఐటిపాముల ప్రాంతాల్లో గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి నకిరేకల్‌లో పెట్రోలింగ్ పెంచాలని డీఎస్పీని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, ప్రేమ్ కరణ్ రెడ్డిలతో పాటు స్థానిక మున్సిపల్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




# నల్గొండ నూతన డి డబ్ల్యూఓ గా లావణ్య కుమారి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిగా మునుగోడు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ డి. లావణ్య కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ?ప్రస్తుతం మునుగోడు సీడీపీఓగా సేవలందిస్తున్న లావణ్య కుమారికి, ఆమె సొంత విధులతో పాటు ఎఫ్ఆర్-49 నిబంధనల ప్రకారం జిల్లా సంక్షేమ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి శృతి ఓఝా మెమో నెం.2575 ద్వారా ఆదేశాలు ఇచ్చారు. శాఖాపరమైన విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్, నల్గొండ జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# వరి పంటలకు సరిపడా విద్యుత్ సరఫరా చేయాలి

కరెంట్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు: సీపీఎం, రైతు సంఘం



చిట్యాల , సెప్టెంబర్ 25 (అక్షర కలం)

వ్యవసాయ రంగానికి అవసరమైన మేరకు నిరంతర విద్యుత్ సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అరూరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వరి పంటలకు నీరు అత్యవసరంగా అవసరమైన సమయంలో విద్యుత్ కోతలు విధించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అవసరమైన మేరకు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోకపోతే రాజకీయాలకు అతీతంగా రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, సీపీఎం మండల నాయకులు నెలికంటి నర్సింహా, పంది నరేష్, రైతు సంఘం నాయకులు సుర్కంటి మోహన్‌రెడ్డి, అరూరి శంభయ్య, ఆడపు రమేష్, సుర్కంటి పాపిరెడ్డి, నెర్లకంటి కృష్ణారెడ్డి, యంపల్ల సత్తిరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు పక్కదారి పడితే అరెస్టే

## --ఎఫ్‌పీఓలతో రైతుకు లాభాల పంట

## --నల్గొండ వ్యవసాయ శాఖ సమీక్షలో కార్యదర్శి సురేంద్రనాథ్ కీలక ఆదేశాలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రతి వ్యవసాయ ఉత్పత్తి ద్వారా రైతుకు అధిక ఆదాయం వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల కార్యదర్శి కే. సురేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులు సబ్సిడీ పథకాలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్స్ ఐడి కచ్చితం చేసినందున యుద్ధ ప్రాతిపదికన నెల రోజులలో ఫార్మర్స్ ఐడిని పూర్తిచేయాలని ఆదేశించారు. సబ్సిడీపై అందించే ఎరువులు ఎట్టి పరిస్థితుల్లో పక్కదారి పట్టరాదని, ఒకవేళ ఎవరైనా ఎరువులను పక్కదారి పట్టిస్తే అలాంటి వారిని గుర్తించి అరెస్టు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఇతర గోదాముల సామర్థ్యాన్ని పెంచాలని, రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఇప్పించాలని, ఎల్ నినో పరిస్థితుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర వచ్చే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర, బోనస్ లకు మించి బయట ఎక్కువ ధర వచ్చేలా ఉంటే ప్రత్యేకించి రైతు ఉత్పాదక సంస్థల ద్వారా వారికి మరింత ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకుగాను రైతు ఉత్పాదక సంస్థలను ప్రోత్సహించాలని, ఈ విషయంలో జిల్లాలో ఉన్న రైతు ఉత్పాదక సంస్థలతో తక్షణమే సమావేశాన్ని నిర్వహించాలని, రాష్ట్రంలో 80 ఎఫ్ పి ఓ లు ఉండగా, 3120 కోట్ల ఎగుమతి వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని, దాన్ని 5000 కోట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఎఫ్ పి ఓ లు ఉత్పత్తులను కొనడం, అమ్మడమే కాకుండా ,నిలువ ఉంచుకోవడం ,ప్రాసెసింగ్, ఎగుమతి స్థాయికి వెళ్ళినప్పుడే మధ్య దళారీల బెడద తగ్గిపోయి వచ్చిన లాభాలు రైతులకు చేరుతాయన్నారు. అందువలన ప్రతి పంటకు ఎపిఓ కు అనుసంధానం చేయడంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో



ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఎఫ్ పి ఓ లు గా తీర్చిదిద్దాలని, స్వయం సహాయక మహిళా సంఘాలు అన్ని పనులు నిర్వర్తించినట్లే రెండేళ్లలో మహిళా సంఘాల మాదిరిగానే అన్ని సంస్థలు పేరు సంపాదించాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 55% డిజిటల్ క్రాఫ్ సర్వే పూర్తయిందని, నల్గొండ జిల్లాలో 62 శాతం డిజిటల్ సర్వే పూర్తయిందని, తక్కినది కూడా తక్షణమే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని, అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, భవిష్యత్తులో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్తున్నారని, అలాగే వినియోగదారులు కూడా ఎంత దరైన వెచ్చించి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. బయో రీసోర్స్ సెంటర్లను చురుకుగా పనిచేసేలా చూడాలని, ప్రకృతి వ్యవసాయం వల్ల భూమి ఆరోగ్యం, సాంద్రత పెరుగుతుందని అన్నారు. వ్యవసాయాన్ని శాస్త్రబద్ధంగా, బాధ్యతాయుతంగా నిర్వహించేలా రైతులను చైతన్యం చేయాలన్నారు. పంట మార్పిడి, సెరికల్చర్ ,హార్టికల్చర్ ను ప్రోత్సహించాలని, వచ్చే సంవత్సరం నల్గొండ జిల్లాలో 1000 ఎకరాలలో సెరికల్చర్ పెంచాలని, అలాగే కూరగాయల సాగును ప్రోత్సహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం ఇతర రాష్ట్రాల నుండి 4,500 కోట్ల రూపాయల విలువచేసే కూరగాయలు మనం దిగుమతి చేసుకుంటున్నామని, ఇలా ఖర్చు చేసే ఆదాయం అంతటిని రాష్ట్ర రైతులకే అందించాల్సిన బాధ్యత వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులపై ఉందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు ఎఫ్ పి ఓ ల ద్వారా కోల్డ్ స్టేజిలను పెంచాలని, అలాగే వ్యవసాయ యాంత్రీకరణ పట్ల దృష్టి సారించాలని ,త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద బ్యానర్ తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహించిన 7 ధాన్యం వెరైటీలకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొనాలని తెలిపారు. వివిధ మార్గాల ద్వారా రైతుకు ఎక్కువ ఆదాయం వచ్చేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భవిష్యత్తులో రైతును కాపాడుకుంటేనే అందరికీ మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ, ఉద్యాన, సహకార, తదితర శాఖల సమీక్ష సందర్భంగా వివరాలను తెలియజేశారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# బీసీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ ..సబ్‌కలెక్టర్





అక్షరకలం దేవరకొండ,

దేవరకొండ మండల పరిధిలోని కొల్ముంతలపహాడ్ – కొండభీమనపల్లి వద్దగల మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/కళాశాలను శుక్రవారం దేవరకొండ సబ్‌కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, డైనింగ్ హాల్, సరుకుల నిల్వ గది, ప్రాంగణ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి, వారికి ప్రభుత్వ నిబంధనలు, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా మౌలిక సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతూ... విద్యార్థులకు నిబంధనల ప్రకారం నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రాంగణ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని, విధుల్లో ఏమాత్రం అలసత్వం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు: కలెక్టర్ కోయ శ్రీహర్ష

జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియలో నష్టపరిహారం ఎక్కువగా ఇప్పిస్తామంటూ మాయమాటలు చెప్పే దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి అమాయక ప్రజలు మోసపోవద్దని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన భూ నిర్వాసితులకు అందాల్సిన నష్టపరిహారాన్ని నేరుగా వారి ఖాతాల్లోకే జమ చేస్తామని, ఇందులో ఎలాంటి దళారుల ప్రమేయానికి తావులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, ఎన్టీపీసీ, సింగరేణి, రాజాపూర్ తదితర ప్రాంతాలలో సింగరేణి సంస్థ విస్తరణకు సంబంధించిన భూసేకరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో నూతన జాతీయ రహదారులు, రైల్వే మార్గాల నిర్మాణం మరియు విస్తరణ పనుల నిమిత్తం కూడా పెద్ద ఎత్తున భూసేకరణ ప్రక్రియ జరుగుతోందని వివరించారు. ఈ బృహత్తర ప్రక్రియను అదనుగా చేసుకుని కొంతమంది స్వార్థపరులు, దళారులు క్షేత్రస్థాయిలో అమాయక ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నట్లు అధికార యంత్రాంగం దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, నిర్దేశిత పరిమితికి మించి అధిక మొత్తంలో నష్టపరిహారం మంజూరు చేయిస్తామని మభ్యపెడుతూ భూములు కోల్పోతున్న రైతులు, నిర్వాసితుల నుంచి దళారులు డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించామని కలెక్టర్ తెలిపారు.



భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి మాత్రమే పరిహారం చెల్లింపు జరుగుతుందని, ఏ ఒక్క అనధికార వ్యక్తి కూడా పరిహారాన్ని పెంచే అధికారాన్ని కలిగి ఉండరని స్పష్టం చేశారు. బాధితులకు అందాల్సిన ప్రతి పైసా వివరాలను సంబంధిత రెవెన్యూ, భూసేకరణ అధికారులు పారదర్శకంగా వెల్లడిస్తారని, పరిహార సొమ్ము నేరుగా లబ్ధిదారులకే చేరుతుందని వివరించారు. పరిశ్రమలు, సింగరేణి విస్తరణలతో పాటు జాతీయ రహదారులు, రైల్వే పనుల భూసేకరణలో మధ్యవర్తులకు ఏమాత్రం ఆస్కారం లేదని తేల్చిచెప్పారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, నష్టపరిహారం పేరిట ఎవరైనా దళారులు రంగప్రవేశం చేసి డబ్బులు డిమాండ్ చేసినా లేదా మాయమాటలతో ప్రలోభపెట్టే ప్రయత్నం చేసినా వెంటనే తిరస్కరించాలని కలెక్టర్ సూచించారు. అనధికార వ్యక్తులు డబ్బులు అడిగిన వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులకు లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్లలో నిర్భయంగా ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. చట్టాన్ని ఉల్లంఘించి బాధితులను మోసం చేసేందుకు ప్రయత్నించే దళారులపై కఠిన క్రిమినల్ చర్యలు తప్పవని కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు.

# ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ కీలక అడుగు: టీడబ్ల్యూయూకు సంపూర్ణ మద్దతు..

## పార్టీ సమన్వయకర్తగా బొంతు రామ్మోహన్

## దశాబ్ద కాలం తర్వాత సంస్థలో ఎన్నికల నగారా;

## అక్టోబర్ 9న పోలింగ్, 17న ఫలితాలు;

## 37 వేల మంది కార్మికుల భవిష్యత్తుకు కీలకం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తింపు సంఘం ఎన్నికల వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అక్టోబర్ 9వ తేదీన జరగనున్న ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ కార్మిక విభాగమైన 'తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్' (టీడబ్ల్యూయూ – రిజిస్ట్రేషన్ నంబర్: 4-4522)కు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి స్థాయి మద్దతు ప్రకటిస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్యేలు, డీసీసీ, సీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలకు అధికారికంగా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. తమ తమ నియోజకవర్గాల పరిధిలోని ఆర్టీసీ డిపోలలో టీడబ్ల్యూయూకు సంపూర్ణ సహకారాన్ని, సమన్వయాన్ని అందించాలని, ఇతర ఏ యూనియన్లను పార్టీ శ్రేణులు ప్రోత్సహించవద్దని ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆర్టీసీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ, క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం




చేసేందుకు మరియు కార్మిక శ్రేణులను సమన్వయం చేసేందుకు ప్రత్యేక సారథ్యాన్ని ఏర్పాటు చేసింది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను ఈ ఎన్నికల ప్రత్యేక సమన్వయకర్తగా నియమించారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంతో పాటు, ఆర్టీసీ కార్మికులను ఏకతాటిపైకి తెచ్చి టీడబ్ల్యూయూ ఘన విజయం సాధించేలా కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. దీంతో డిపోల వారీగా రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. సుదీర్ఘ విరామం అనంతరం జరుగుతున్న ఈ ఎన్నికలు ఆర్టీసీ చరిత్రలో అత్యంత ప్రాధాన్యతను సంతరించు కున్నాయి. చివరిసారిగా 2016 జూలై 19న గుర్తింపు సంఘం ఎన్నికలు జరగగా, ఆ తర్వాత పదేళ్ల పాటు ఎన్నికలు నిర్వహించలేదు. ఎట్టకేలకు కార్మిక శాఖ షెడ్యూల్ విడుదల చేయడంతో సెప్టెంబర్ 21 నుంచే ఎన్నికల ప్రక్రియ మొదలైంది. అక్టోబర్ 9న పోలింగ్ నిర్వహించి, అక్టోబర్ 17న ఫలితాలు వెల్లడించనున్నారు. నాలుగు జోన్లు, పదకొండు రీజియన్ల పరిధిలో పోటీకి మొత్తం 11 కార్మిక సంఘాలు అర్హత సాధించి బరిలో నిలిచాయి. ప్రతి కార్మికుడు రెండు ఓట్లను వినియోగించుకునే వెసులుబాటు కల్పించారు. అందులో ఒకటి రాష్ట్ర స్థాయి జోనల్ ప్రతినిధి కోసం కాగా, మరొకటి రీజియన్ స్థాయి ప్రతినిధి కోసం వేయాల్సి ఉంటుంది. కరీంనగర్, హైదరాబాద్, గ్రేటర్ హైదరాబాద్ సిటీ జోన్లతో పాటు రాష్ట్రంలోని 11 రీజియన్ల పరిధిలో ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. ఈ ఎన్నికల ఫలితాలు కేవలం ఒక యూనియన్ గెలుపోటములకే పరిమితం కాకుండా, సంస్థలోని 37 వేల మందికి పైగా కార్మికులు, ఉద్యోగుల భవిష్యత్తును నిర్దేశించనున్నాయి. సంస్థలో గుర్తింపు పొందే ఏకైక సంఘానికే యాజమాన్యంతో అధికారికంగా చర్చలు జరిపే రాజ్యాంగబద్ధమైన హక్కు లభిస్తుంది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ, డీఏ ఆధారపడి ఉంటుంది.

## జోగులాంబ గద్వాల్ పోలీస్ విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు కుటుంబానికి అండగా జిల్లా ఎస్పీ.



**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

కుటుంబ సభ్యులకు కార్పస్ ఫండ్ చెక్కులు అందజేసిన జిల్లా ఎస్పీ -- సంక్షేమ ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలుహార్ట్ స్ట్రోక్ కారణంగా తేది.22.12.2020 న మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్యామప్ప కుటుంబ సభ్యులకు కార్పస్ ఫండ్ కింద జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్., శుక్రవారం చెక్కులను అందజేశారు. శ్యామప్ప కుటుంబానికి కార్పస్ ఫండ్ ద్వారా అందాల్సిన ఆర్థిక సహాయంలో భాగంగా, గత నెలలో రెండో భార్య మనోర, కుమారుడు తేజ లకు ఒక్కొక్కరికి రూ. 12,450/- చొప్పున రెండు చెక్కులు అందజేయగా, ప్రస్తుతం మొదటి భార్య కుమారుడు పి.కె. శ్రీకర్ మరియు శ్యామప్ప తల్లి నాగమ్మలకు జిల్లా ఎస్పీ ఒక్కొక్కరికి రూ. 12,450/- చొప్పున చెక్కులను అందజేశారు. కుటుంబ సభ్యులకు కార్పస్ ఫండ్ కింద అందించిన నాలుగు చెక్కుల మొత్తం రూ. 48,000/-. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మృతిచెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ద్వారా అందాల్సిన సంక్షేమ ప్రయోజనాలు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారికి అందాల్సిన మిగిలిన ప్రయోజనాలు కూడా త్వరితగతిన అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల పోలీస్ శాఖ నిరంతరం బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో సాయి కృష్ణ, కార్యాలయ సూపరిడెంట్ నాగమణి, జూనియర్ అసిటెంట్ గాయత్రీ, శ్యామప్ప కుటుంబ సభ్యులు పి.కె. శ్రీకర్, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థినులకు ఎమ్మెల్యే సన్మానం





**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన గద్వాల టౌన్ రామ్‌నగర్‌కు చెందిన తేజస్విని, కురవపల్లి గ్రామానికి చెందిన తులసిని గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సన్మానించారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థినులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థినులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. వీరి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని గద్వాల నియోజకవర్గంలోని మరింత మంది విద్యార్థులు విద్య, వైద్యంతో పాటు వివిధ రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం నరసింహులు, మాల శ్రీనివాసులు, రామాంజనేయులు, ఆంజనేయులు, కిట్టు, మాజీ సర్పంచ్ వాసు, రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కె. గోపాల్ ఏఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్వయంగా గోపాల్‌కు స్టార్స్ తొడిగి పదోన్నతి అభినందనలు తెలిపారు. కృషి, నిబద్ధతకు పదోన్నతి గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. పదోన్నతి కేవలం హోదా పెరగడం మాత్రమే కాదని, అదే సమయంలో బాధ్యతలు కూడా మరింత పెరుగుతాయని ఎస్పీ అన్నారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలని సూచించారు. విధుల్లో భాగంగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని



నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు సిబ్బంది ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

# ఐకేపీ వీవోఏలకు ఏళ్ల తరబడి అన్యాయం

### క్షేత్రస్థాయిలో శ్రమ మాది.. గుర్తింపు మాత్రం పైస్థాయికేనా?

### వేతనాలు, ఉద్యోగ భద్రత, అధికారిక గుర్తింపు కల్పించాలని వీవోఏల డిమాండ్

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఐకేపీ వీవోఏలు (గ్రామ సంఘాల సహాయకులు) ఏళ్ల తరబడి సరైన గుర్తింపు, న్యాయం దక్కక తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సంస్థలకు వెన్నెముకగా నిలుస్తూ అనేక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ తమ సమస్యలను పట్టించుకునే వారు లేకపోవడంతో వీవోఏలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఉద్యమాలు చేసినా సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన**

గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సెర్ప్ ఉద్యోగులు హెచ్‌ఆర్ పాలసీ, వేతనాల పెంపు తదితర డిమాండ్లతో సమ్మెలు, ధర్నాలు నిర్వహించిన సందర్భాలను వీవోఏలు గుర్తుచేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు సిబ్బంది అంతా కలిసి క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టారని చెబుతున్నారు. కింది స్థాయి ఉద్యోగులందరికీ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని అప్పట్లో డిమాండ్ చేసినప్పటికీ, ప్రభుత్వంతో జరిగిన చర్చలు ప్రధానంగా ఏపీఎంలు, సీసీల స్థాయికే పరిమితమయ్యాయని వీవోఏలు ఆరోపిస్తున్నారు.

**పైస్థాయి సిబ్బందికే ప్రయోజనాలు?**

ఆ సమయంలో చర్చల అనంతరం ఏపీఎంలు, సీసీలకు వేతనాల పెంపుతో పాటు తగిన గుర్తింపు లభించిందని, అయితే గ్రామస్థాయిలో అసలు పనిని నిర్వహించే వీవోఏలు,



మండల సమాఖ్య అకౌంటెంట్ల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని వారు పేర్కొంటున్నారు. తమ శ్రమను ఉపయోగించుకున్నప్పటికీ తమ హక్కులు, సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేశారని వీవోఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామస్థాయిలో కీలక బాధ్యతలు**

గ్రామాల్లో మహిళా సంఘాల ఏర్పాటు నుంచి వాటి కార్యకలాపాల నిర్వహణ వరకు వీవోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి పథకాలు, రుణాల రికవరీ, పొదుపులు, సమావేశాల నిర్వహణ, గ్రామ సంఘాల రికార్డుల నిర్వహణ తదితర అనేక పనులను క్షేత్రస్థాయిలో దగ్గరుండి పర్యవేక్షిస్తున్నామని వారు చెబుతున్నారు.

**పని మాది.. అధికారాలు మాత్రం ఇతరులకు?**

అనేక బాధ్యతలను వీవోఏలే క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నప్పటికీ అధికారిక పోర్టల్స్, ఆన్‌లైన్ వ్యవస్థల్లో మాత్రం సీసీలకే లాగిన్ ఐడీలు, అధికారాలు కల్పిస్తున్నారని వీవోఏలు ఆరోపిస్తున్నారు. తాము నిర్వహిస్తున్న పనికి అనుగుణంగా అధికారిక గుర్తింపు, లాగిన్ సదుపాయాలు కల్పించకపోవడం వల్ల తమ సేవలకు విలువ లేకుండా పోతుందని వారు అంటున్నారు.

**న్యాయం చేయాలని డిమాండ్**

రాత్రింబవళ్లు పనిచేయించుకుంటూ కనీస గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, తగిన గుర్తింపు కల్పించకపోవడం బాధాకరమని వీవోఏలు పేర్కొంటున్నారు. క్షేత్రస్థాయిలో తమ సేవలను ప్రభుత్వం గుర్తించి, వేతనాలను పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. అధికారిక వ్యవస్థలో తమకు తగిన గుర్తింపు, అవసరమైన లాగిన్ అధికారాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఏళ్ల తరబడి గ్రామీణ మహిళా సంఘాల బలోపేతం కోసం పనిచేస్తున్న వీవోఏల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## కలెక్టర్ ను సన్మానించిన అధికార యంత్రాంగం.

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

**జాతీయస్థాయిలో జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతి.**

**ఉత్తమ నీటి నిర్వహణపై ప్రసంగించడం గొప్ప అవకాశం.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



ఉత్తమ నీటి నిర్వహణపై ఢిల్లీలో తనకు ప్రసంగించే అవకాశం లభించడంతో జాతీయస్థాయిలో జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతి ఇనుమడించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఈ నెల 20-26వ తేదీ వరకు కేంద్ర జల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్ లో ఈనెల 24న కలెక్టర్ పాల్గొని వచ్చిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా అధికార యంత్రాంగం తరపున పలువురు అధికారులు ఐడిఓసి లోని చాంబర్ లో జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి వనరులను సంరక్షించుకునేందుకు ప్రణాళికలు రూపొందించడమే కాక వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసినప్పుడే అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున ఉన్న నీటి వనరులను కాపాడుకునేందుకు ప్రజల భాగస్వామ్యంతో చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, డిపిఓ శ్రీకాంత్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,
డిఐఈఓ హృదయ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## "ఎయిడ్స్" నియంత్రణపై కళాజాత అవగాహన ప్రదర్శన....

**నారాయణపేట, సెప్టెంబర్, 25, అక్షర కలం;**



ఎయిడ్స్ నియంత్రణ కళాబృందం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో వెన్నెల కల్చరల్ అకాడమీ కళాకారులు శుక్రవారం ఉదయం మరికల్ బస్టాండ్ లో అదేవిదంగా ధన్వాడ గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో విద్యార్థులు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పై పల్లె సుద్దులు ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ఎవరికి వారు ఎయిడ్స్ సమాచారాన్ని తెలుసుకొనేందుకు తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఏర్పాటు చేసినటువంటి యాప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు "ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత ప్రదర్శన " ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్వో , వైద్య సిబ్బంది ఎమ్. పి. డి. ఓ అదే విదంగా లింక్ వర్కర్ స్కీం. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నోవా, సూపర్ వైజర్ కృష్ణ శాంతమ్మ, పద్మ, లక్ష్మణ్ కళాకారులు రవి శంకర్ నరసింహ యాదగిరి చెన్నయ్య కవిత జి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు కళాకారులు నరసింహ యాదగిరి చెన్నయ్య ఝాన్సీ జి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐడీఓసీ భవన పనులు వేగవంతం చేయాలి: - కలెక్టర్ సిహెచ్ ప్రియాంక :

**నారాయణపేట, సెప్టెంబర్,25, అక్షర కలం:**



నారాయణపేట:నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ (ఐడీఓసీ) సముదాయ భవన పనులను త్వరగా, నాణ్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె భవన నిర్మాణ స్థలాన్ని సందర్శించి, పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్, మినిస్టర్ ఛాంబర్, మీటింగ్ హాల్‌లను పరిశీలించారు. మీటింగ్ హాల్‌లో ప్రొజెక్టర్ ఏర్పాటు, వీడియో కాన్ఫరెన్స్ టీవీ వ్యవస్థపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన సూచనలు ఇచ్చారు. భవనం బయట హార్టికల్చర్, గ్రీనరీ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ వెంకటరమణ, డిఈ రాములు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి చొరవ, డీకే శివకుమార్ సహకారం

### - కోయిల్‌సాగర్ సాగునీరు ప్రవాహం ప్రారంభం :

### - నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి:

**నారాయణపేట, సెప్టెంబర్,25, అక్షర కలం:**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరించి, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు సాగునీరు విడుదల చేయించింది. కర్ణాటక రాష్ట్రం నుంచి జూరాల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించినట్లు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్. సూర్యమోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సహకారం తో, జూరాల, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని సూర్యమోహన్‌రెడ్డి అన్నారు. సాగునీరు విడుదలకు సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి, మంత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి నీటిని విడుదల చేయించేందుకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రివర్యులు అహర్నిశలు శ్రమించి, సమావేశాలు నిర్వహించి పాలమూరు రైతుల బాధలను తొలగించే విధంగా చర్యలు తీసుకున్న అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అఖిలపక్ష పార్టీలు ధర్నాలు నిర్వహిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, కావాలంటే సమస్యను పరిష్కరించడానికి చర్చించాలని సూర్యమోహన్‌రెడ్డి కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ చెన్నయ్య, ఉపసర్పంచ్ కాజా, మండల నాయకులు వీరన్న, మరికల్ పట్టణ అధ్యక్షుడు హరీష్‌కుమార్, పెంటమీది రాఘవేంద్ర, కాటె కొండ ఆంజనేయులు, ఆటోమొబైల్ రఘు, రామకృష్ణారెడ్డి, పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రైతులు ఈ నీటి విడుదలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955